**గౌరవ న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకర రావు**

**ఐ.ఏ.సంఖ్యలు 2/2018 మరియు 3/2018**

**ఇన్/మరియు**

**క్రిమినల్ అప్పీల్ నం.1153/2015 ఉమ్మడి తీర్పుః**

పిటిషనరు (అర్జీదారు) – డీ ఫాక్టో ఫిర్యాది, ఐ.ఎ.సంఖ్యలు. 2&3/2018 ను *దాఖలు చేసి,* చెల్లింపు బదలాయింపు ఉపకరణ చట్టము (నెగోషియబుల్ ఇన్ స్ట్రుమెంట్స్ యాక్ట్) లోని విభాగము 138 క్రింద నేరమును కలిపుటకు అనుమతి కోరుచూ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఫర్ ట్రయల్ ఆఫ్ కమ్యూనల్ అఫెన్స్ కేసెస్-కమ్-VII అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, హైదరాబాద్ వారు తేది.17-11-2015 నాడు క్రిమినల్ అప్పీలు సంఖ్య. 464/2013లో జారీ చేసిన తీర్పు ద్వారా విధించిన శిక్షను రద్దు చేయవలసినదిగా మనవి చేసెను.

2. క్రిమినల్ అప్పీలు సంఖ్య.464/2013లో అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఫర్ ట్రయల్ ఆఫ్ కమ్యూనల్ అఫెన్స్ కేసెస్-కమ్-VII అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, హైదరాబాద్ వారు తేది. 17-11-2015 నాడు జారీ చేసిన తీర్పుకు వ్యతిరేకముగా క్రిమినల్ అప్పీలు నిర్వహించబడెను.రూ.2,65,000/-లమొత్తమునకు ఇచ్చిన మూడు

చెక్కులు చెల్లనందున, ఒక ప్రైవేట్ ఫిర్యాదును చట్టములోని విభాగము 138 క్రింద సి.సి.సంఖ్య.425/2009లో వేయగా అది క్రిమినల్ కేసుగా దాఖలైనది.ట్రయల్ కోర్టు వారు తేదీ.16-04-2013 నాడు తీర్పును జారీ చేసి, ముద్దాయిని విడుదల చేసిరి.లోయర్ అప్పీలేట్ కోర్టులో ఫిర్యాది క్రిమినల్ అప్పీలు సంఖ్య.464/2013 ను దాఖలు చేయగా, లోయర్ అప్పీలేట్ కోర్టు వారు విడుదల తీర్పును త్రిప్పివేసి, ముద్దాయి అట్టి నేరమును చేసెనని కనుగొని, ఒక సంవత్సరము కఠిన కారాగార శిక్ష మరియు రూ.2,65,000/- జరిమానాను విధించెను. మరియు అట్టి రూ.2,65,000/- నుండి రూ.2,60,000/-ను ఫిర్యాదికి నష్టపరిహారముగా ఇవ్వాలని తీర్మానించిరి. మరియు 2 నెలల గడువులో అన్ని జరిమానాలను కట్టవలెనని అట్లు చేయుటలో విఫలమైతే 3 నెలలు శిక్షను విధించిరి. లోయర్ అప్పీలేట్ కోర్టు వారు తేది. 17-11-2015 నాడు జారీ చేసిన తీర్పు ద్వారా విధించిన శిక్షకు వ్యతిరేకముగా, ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడెను.

3. అప్పీలు పెండింగులో ఉండగా, అప్పీలులోని డీ ఫాక్టో ఫిర్యాది – ప్రతివాది సంఖ్య.1, ఆ *నేరమును కలుపుటకు* అనుమతి కోరుచూ, ఆమె, పైన చూపిన కన్ విక్షన్ తీర్పును కొట్టి వేయవలసినదిగా మనవి చేసెను.డీ ఫాక్టో కంప్లనెంట్ మరియు అప్పిలెంట్ హాజరుగా నుండి అట్టి నేరమును *కలుపుటకు అనుమతి* కొరకు వేడుకొనిరి. మరియు అట్టి వివాదాంశమును కోర్టుకు వెలుపల పరిష్కరించుకొనిరని తెలియజేసిరి.

4. సర్వోన్నత న్యాయస్థానము వారు స్పష్ట పర్చిన ప్రకారము, 10% జరిమానా చెల్లించినపుడు మరియు ప్రత్యేకమైన పరిస్థితులలో జరిమానాను తగ్గించుటకు కోర్టు వారికి విశేషాధికారము కలదనియూ, అట్టి పరిస్థితులలో నేరమును మిళితము చేయుటకు అనుమతి నియవచ్చుననియూ తెలియుచున్నది.కక్షిదారులు వారివారి చెక్ మొత్తము గూర్చిన అక్కౌంట్లకు కోర్టుకు వెలుపల పరిష్కారము చేసికొనిరని తెలిపిరి.

5. ఆ సంగతులను పరిగణించి, ఈ కోర్టు వారు తేది.09-07-2018నాడు ఐ.ఎ.సంఖ్య.3/2018 లో డాకెట్ ఆర్డర్ జారీ చేసిరి. దాని ప్రకారము ఆయా చెక్కులలోని మొత్తము సొమ్ములో 8% శాతము ప్రధాన న్యాయమూర్తి రిలీఫ్ ఫండ్ కు

చెల్లించవలెను. అట్టి చెల్లింపు రశీదును తేది.23-07-2018 లోగా దాఖలు చేయుటకు గడువు విధించబడెను.

6. ప్రస్తుత అప్పీలు లోని ఐ.ఎ.సంఖ్య.3/2018 లోని డాకెట్ ఆర్డర్ ననుసరించి, షరతులతో కూడిన ఆర్డర్ ను మిశ్రమ ఫీజును చెల్లించుట ద్వారా అమలు చేసినందున నేరమును మిశ్రమము చేసిరి. మరియు ఈ క్రిమినల్ అప్పీలు ఆమోదించబడెను. కావున ముద్దాయి విడుదల పొందెను. బెయిల్ బాండ్స్ రద్దు చేయబడినవి.

ఫలితముగా ఐ.ఎ. సంఖ్యలు.2 మరియు 3 ఆమోదించబడెను. మరియు నేరమును మిళితము చేయుటకు అనుమతించబడెను. అందువలన తేది.17-11-2015 నాడు లోయర్ అప్పీలేట్ కోర్టు క్రిమినల్ అప్పీలు సంఖ్య.464/2013 లో శిక్షవిదిస్తూ జారీ చేసిన తీర్పు కొట్టివేయబడెను. ఫలితముగా ప్రస్తుత అప్పీలులో ముద్దాయిని విడుదల చేస్తూ, బెయిల్ బాండ్లను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిరి.

దాని మూలముగా, ఇతరత్రా పిటిషన్లు ఏమైనా పరిష్కారము కానివి ఉన్నచో, అవి కూడా ముగించబడినవి.

**డాక్టర్ బి. శివ శంకర రావు, న్యాయమూర్తి**

23.07.2018